భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లకు నివాళిగా కాగడాల ప్రదర్శన

విశాలాంధ్ర - విశాఖ : భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా విశాఖ పౌర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విశాఖ బీచ్ రోడ్ లోని సబ్ మెరైన్ నుండి భగత్ సింగ్ విగ్రహం వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు పౌర ప్రజా సంఘాల సమన్వయ కర్త పాత్రపల్లి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సభలో పౌర ప్రజా సంఘం నాయకులు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా మాతృ దేశ విముక్తికై యుక్త వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన గొప్ప పోరాట యోధులు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవులని కొనియాడారు. పాశ్చాత్య సంస్కృతి ప్రభావానికి లోనై మన దేశంలో ఉన్న యువత అశ్లీలత, మద్యం, మత్తు పదార్థాలకు బానిసలై చెడు మార్గం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భగత్ సింగ్ లాంటి విప్లవ వీరుల జీవిత చరిత్రను నేటి తరం యువతకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. భగత్ సింగ్‌కి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలని, భగత్ సింగ్ వర్ధంతి, జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకి మహిళలు, దళితులు, ఆదివాసీలపై దాడులు పెరుగుతున్నాయని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను హరిస్తున్నారని అన్నారు. విద్యను కాషాయకరణ చేస్తూ నూతన విద్యావిధానాన్ని తీసుకొచ్చి మనువాద భావా జలాన్ని దేశ ప్రజలపై బిజెపి ప్రభుత్వం బలవంతంగా రుద్దు తోందన్నారు. దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకగా ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం వేగంగా జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి ఎం.లక్ష్మి, మార్క్సిస్ట్ అధ్యయన కేంద్రం ప్రతినిధి ఎం.పైడిరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు సిహెచ్.భాగ్యలక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ వై. రాంబాబు, ఏఐటీయూసీ నాయ కులు రెహమాన్, వదాల గోవింద్, న్యాయవాదులు చలం, పద్మ, ఐ ఎఫ్ టి యు ప్రతినిధి కొండయ్య, భారత నాస్తిక సమాజం ప్రతినిధులు నూకరాజు, రాంప్రభు, జ్ఞానానంద, మత్స్య కార్మిక సంఘం ప్రతినిధులు నాగభూషణం, కాసు బాబు, ప్రజానాట్యమండలి ప్రతినిధులు దేవుడమ్మ, చిరంజీవి, లక్ష్మణరావు, రవి, ఫిషింగ్ హార్బర్ యూనియన్ ప్రతినిధులు వజ్రం, గురుమూర్తి, వీధి విక్రయిదారుల సంఘం ప్రతినిధి వెంకటేశ్వరరావు, యువజన సంఘ నాయకులు కె.రమణ, అశోక్, ఇతర విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు గొప్ప దేశ భక్తులు : సీపీఐ, ఏఐటీయూసీ

విశాలాంధ్ర - విశాఖ : దేశ స్వాతంత్ర కోసం మార్చి 23న తమ ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లకు సీపీఐ, ఏఐటీ యూసీ ఘనంగా నివాళు లర్పించాయి. సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా తగరపువలసలో గురువారం సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఆర్ భవన్ నుండి పైవంతెన ఎన్‌టిఆర్ విగ్రహం, తిరిగి అంబేద్కర్ విగ్రహం మీదగా సీపీఐ కార్యాలయం వరకు ప్రదర్శన జరిగింది. అనంతరం జీఆర్ భవన్‌లో సమావేశం నిర్వహించి, ఘనంగా నివాళులుర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ విశాఖ జిల్లా కార్య దర్శి మరుపిళ్ల పైడిరాజు మాట్లాడుతూ 1931 మార్చి 23 విషాద కరమైన రోజని అన్నారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు లాలా లజపతిరాయ్ ని పొట్టన పెట్టుకున్న బ్రిటిష్ అధికారిని మట్టు పెట్టారన్న నెపంతో నిబంధనలకు విరుద్ధంగా కిరాతక బ్రిటిష్ వారు రాత్రి 7.30 తరువాత ఎవరికీ తెలియకుండా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లను ఉరి తీశారని తెలిపారు. ఉరికంబాన్ని ఎక్కే ముందు కూడా విప్లవం వర్ధిల్లాలి అని నినాదాలు ఇస్తూ వీర మరణం పొందారని చెప్పారు. సీపీఐ సీనియర్ నాయకులు అల్లు బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొండపు ఈశ్వరరావు, రాంపైడి, స్థానిక సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు కానూరి రాంబాబు, మోర అప్పలరాజు, తూతిక సోమరాజు, ప్రజా గాయకుడు చిన్న రెడ్డి, చిల్ల అప్పలసూరి ఎరుసు అప్పలనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం : దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులైన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవుల 92వ వర్ధంతి వేడుకల సందర్భంగా ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహనీయుల త్యాగాలు-నేటి యువత అనే అంశంపై గురువారం సదస్సు జరిగింది. ఈ సదస్సుకి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్ అధ్యక్షత వహించి ముందుగా నర్సీపట్నం టౌన్ ఎస్ఐ గోవిందరావుతో, నర్సీపట్నం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజు తో ముందుగా భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై గోవిందరావు,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలు త్యాగాలు చేసిన గొప్ప విప్లవ పోరాట యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని కొనియాడారు. విద్యార్థులు సమాజంలో ఉన్న చెడుమార్గాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే విధంగా ఉండాలని, 23 ఏళ్ల యుక్త వయసులో ప్రాణ త్యాగాలు చేసినటువంటి వీరుల చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత తమ యొక్క జీవితంలో పైకి రావాలని అన్నారు. అదే విధంగా స్థానిక డిగ్రీ కళాశాల ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి.రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సతీష్, మనిధర్, సామాజిక హక్కుల వేదిక జిల్లా నాయకులు రాము నాయుడు, డిహెచ్‌పిఎస్ నాయకులు డిసిహెచ్ రాజబాబు, రైతు సంఘం నాయకులు గురుబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 63 వ వార్డు పరిధిలోగల కాకరలోవ గ్రామం భగత్ సింగ్ కార్యాలయంలో వద్ద గురువారం సర్దార్ భగత్ సింగ్ 92 వ వర్ధంతి సందర్భంగా సీనియర్ కామ్రేడ్ సూరిబాబు పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు మాట్లాడుతూ 1931 మార్చి 23వ తేదీన సర్దార్ భగత్ సింగ్ మరియు రాజ్ గురు మరియు సుఖదేవ్ ముగ్గురిని బ్రిటిష్ పాలకులు ఉరితీసినారు భారతదేశం కోసం అతి చిన్న వయసులో ప్రాణాలు త్యాగం చేసి అమరులు అయ్యారు తెల్ల దొరల పాలన నుంచి భారతదేశ విముక్తి కోసం పాటుపడ్డారు మండే అగ్నిగోళముల తెల్లదొరతనాన్ని వనికించారు బ్రిటీష్ వారి అరాచకాలను అడ్డుకున్నారు. విప్లవ తోటలో విరిసిన అరుణ వరుణ కుసుమాలు భగత్ సింగ్ రాజ్గుర్ సుఖదేవ్ విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్రం వస్తాదని నమ్మిన విప్లవకారులు వీరే నేటి యువతకు వీరే ఆదర్శం అన్నారు ఇంక్విలాబ్ జిందాబాద్ మరియు జోహార్ సర్దార్ భగత్ సింగ్ భగత్ సింగ్ ఆశయాలు మరువలేనివి భగత్ సింగ్ ఆశయాలు సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ జి రామకృష్ణవై కనకేశ్వరరావు టి.రాము కామేశ్వరరావు శ్రీరామ్ మూర్తి బి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

చోడవరం : స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు, ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచిన వీరుడు భగత్ సింగ్ అని భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా సమితి సభ్యుడు రెడ్డివల్లి అప్పలరాజు అన్నారు. స్థానిక కొత్తూరు జంక్షన్‌లో కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చి, స్వాతంత్ర్యోద్యమం లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో భగత్ సింగ్ ఒకడు అన్నారు. ఈ కారణంగానే షహీద్ భగత్ సింగ్‌గా కొనియాడబడుతున్నాడు అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ. అనుబంధ ప్రజా సంఘాలు వారు పాల్గొన్నారు.

అరకులోయ : బ్రిటీష్ గుండెల్లో గుబులు పుట్టించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల 92వ వర్ధంతి సందర్భంగా అరకులోయ మండలం లో గురువారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులు చిత్రపటానికి పులమల వేసి నివాళ్లులు అర్పించారు. ఈ సందర్భంగా కె.రాజశేఖర్ మాట్లాడుతూ విధ్యార్థులు, యువత అందరూ కూడ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్‌ల పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన భారత రత్నాలూ సర్దార్ భగత్ సింగ్, రాజ్‌గురు సుఖదేవ్‌లు అన్నారు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి ఒకె చోట చదివి స్వతంత్ర సంగ్రామంలో వీరోచితమైన పోరాటాలు నిర్వహించి భారత యువతకు ఆదర్శప్రాయంగా నిలిచిన ఉద్యమకారులు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ,ప్రసాద్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ప్రవేశం కోసం దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర - భీమిలి : కేజీబీవీలలో బాలిక విద్యాలయాల్లో 6, 11వ తరగతిలో ప్రవేశం కోసం 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్లు భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు రాష్ట్ర సమగ్ర శిక్ష పథక సంచాలకులు ఎస్ సురేష్ కుమార్ తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 352 కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో 2023 -24 విద్యా సంవత్సరానికి గాను ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు ఈనెల 27 నుండి ఏప్రిల్ 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని అనాథలు బయట పిల్లలు పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు ఆన్లైన్లో చేసుకోవాలని తెలిపారు. అవసరమైన సమాచారం వెబ్ సైట్ లో పొందుపరిచామని తెలిపారు.

ఆనందపురం ఎంఈఓగా బాలామణి

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనంద పురం మండలం విద్యా శాఖ అధి కారిగా భీమిలి విద్యాశాఖ అధికారి, కే.బాలామణిని పూర్తి బాధ్యతలు ఎఫ్ఏసి గా నియమించిన జిల్లావిద్యాశాఖ అధికారిని, గతంలో ఈమె మండలంలో బోయ పాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా సుదీర్ఘకాలం పనిచేశారు. ప్రస్తుతం భీమిలితో పాటు అనందపురం లో కూడా ఈమె బాధ్యతలు నిర్వహిస్తారు. ఇది వరకు ఆనంద పురం ఎంఈఓగా విధులు నిర్వ హించిన పద్మావతి ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన నేపథ్యంలో సస్పెండ్ అయిన సంగతి మనకు తెలిసిందే. బాలామణి నియా మకం పట్ల విశాఖ జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్ అంబేద్కర్ హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధి కల్పనలో జగనన్న భేష్

విశాలాంధ్ర - అచ్యుతాపురం : ఉపాధి కల్పనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి భేష్ అని అచ్యుతాపురం సర్పంచ్ కూండ్రపు విమలా నాయుడు అన్నారు. బుదవారం స్థానిక గ్రంథాలయం ఎదురుగా ఫిష్ ఆంధ్రా పేరుతో చేపల మార్కెట్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సబ్సిడీతో కూడిన రుణాలు ఇప్పిస్తూ యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మార్కెట్ రేటు కంటే అతి తక్కువ ధరకు అన్ని రకాల చేపలు అందుబాటులో ఉంటాయని, షాపు యజమాని గంగిరి బాపు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి లక్ష్మణరావు, కూనిశెట్టి రమణ, చిలుకు, చిన్నారావు, కిల్లాడి కృష్ణ, కిరణ్, రమణ, రాజు గారు, చిరంజీవి, అప్పారావు, నాయుడుబాబు పాల్గొన్నారు.

లక్ష్య సాధనే ప్రధాన ధ్యేయం

విశాలాంధ్ర - గోపాలపట్నం : విద్యార్థులు లక్ష్య సాధనే ధ్యేయంగా చదివితే సాధించలేనిది ఏది ఉండదని మోటివేషన్ స్పీకర్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ మజ్జి శ్రీనివాస రావు అన్నారు. బెహరా పాలిటెక్నిక్ కళాశాలలో కళాశాల ఎండీ డా.విజయ చైతన్య అధ్వర్యంలో ఇంపాక్ట్ సౌజన్యంతో కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు నీ గురించి నీవు తెలుసుకో (నో యువర్ సెల్ఫ్) అనే అంశంపై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. విద్యార్థులు తమలో ఉన్న స్కిల్స్ ను ఏవిధంగా పెంపొందించుకోవాలి, తమ లక్ష్యసాధనకు ఏ విధంగా అధిగమించాలి, భవిష్యత్ ప్రణాళికలపై అవగాహన కల్పించారు.

పాత భవనం కుప్పకూలి ముగ్గురు మృత్యువాత

సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన మేయర్, కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : పాత భవనం కూలి ముగ్గురు మృత్యువాత పడటం దురదృష్టకరమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆమె నాలుగవ జోన్ పరిధి రామజోగిపేటలో మూడు అంతస్తుల భవనం కూలిన విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవనం కూలిన సంఘటనలో ముగ్గురు మృత్యువాత పడ్డారని, మరో ఐదుగురుకి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. సంఘటన స్థలంలో చనిపోయిన వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ఇది ఎంతో బాధాకరమైన విషయమని, ఇటు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆ కుటుంబాన్ని జీవిఎంసి తరఫున ఆదుకుంటామని తెలిపారు. నాలుగవ జోన్ పరిధి పురాతన నగరం కావున చాలావరకు పురాతన భవనాలు ఉన్నాయని వాటన్నిటినీ పరిశీలించి ప్రమాదం వాటిల్లే భవనాలను ఆయా ఇంటి యజమానులతో మాట్లాడి వారిని ఖాళీ చేయించే ప్రయత్నం చేయాలని జీవిఎంసి కమిషనర్ పి రాజాబాబుకు సూచించారు. అనంతరం కమిషనర్ పి రాజాబాబు మాట్లాడుతూ ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరమని జీవిఎంసి యంత్రాంగం సహాయక చర్యలు వెంటనే ప్రారంభించిందని తెలిపారు. నగరంలో ఉన్న పురాతన భవనాలను గుర్తించి ఒక నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - అనంతగిరి : అనంతగిరి మండలం హుకుంపేట మండలం సరిహద్దు గ్రామలు దెక్కపురం, పట్కదవడ (డొనీమోరి) గ్రామలకు రోడ్డు నిర్మాణం కోసం శంఖుస్థాపన ప్రారంభోత్సవం కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ సోమేల. రూతు అధ్యక్షతన అనంతగిరి ఎంపిపి శెట్టీ. నీలవేణి అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు హుకుంపేట జడ్పీటీసీ రేగం.మత్స్యలింగం ప్రజా ప్రతినిధులు పాల్గొని 2 కోట్ల 40 లక్షల నిధులతో రోడ్డు శంఖుస్థాపన చెయడం జరిగింది ఈ సందర్భంగా అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు మాట్లాడుతూ అనంతగిరి పంచాయతీ రాజుపాక గ్రామం నుండి దెక్కపురం భూర్జ పంచాయతీ పట్కదవడ (డొనీమోరి) వరకు రోడ్డు మంజూరు చెయడం కోసం అనంతగిరి, హుకుంపేట ఉభయ జడ్పీటీసీలు ఆయా గ్రామాల్లో కాలినడకన పర్యటించి రోడ్డు నిర్మాణం కోసం జిల్లా పరిషత్ సమావేశంలో చర్చించి జాతీయ ఉపాధి నిధుల నుండి 2 కోట్లా 40 లక్షల నిధులు మంజూరు చెయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ సోమేల. రూతు,ఎగువశోభ సర్పంచ్ కొర్ర సింహాద్రి, టోకురు సర్పంచ్ కిల్లో. మోస్య అనంతగిరి వైస్-సర్పంచ్ పాంగి. అర్జున్, కో-ఆప్షన్ సభ్యులు షేక్ మద్దీన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమేల.నాగులు, గిరిజన సంఘం కార్యదర్శి జన్ని. సుబ్బారావు, జన్ని గుండు, సరాజీ. సురేష్ పంచాయతీ సెక్రటరీ జోగరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజాశేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సంధ్య భారతి, మహిళ పోలీసు సన్యాసమ్మ, కిల్లో. బాలరాజు, అప్పలరాజు పాల్గొన్నారు

డీసీసీబీ డైరెక్టర్‌గా అంకంరెడ్డి పార్వతి నియామకం



విశాలాంధ్ర - నాతవరం : డీసీసీబీ డైరెక్టర్‌గా అంకంరెడ్డి పార్వతిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ అన్నారు. నాతవరం మండలానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు డీసీసీబీ డైరెక్టర్‌గా పని చేస్తూ ఇటీవల మరణించడం జరిగిందన్నారు. జమీలు మరణించిన వెంటనే నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులుగా జమీలు సతీమణి అంకంరెడ్డి పార్వతిని నియమించామన్నారు. డిసిసిబి డైరెక్టర్‌గా అవకాశం ఇవ్వాలని వ్యవసాయశాఖ మంత్రిని కోరామని, మొదట్లో సాంకేతిక సమస్య కారణంగా, తర్వాత ఎన్నికల కోడ్ కారణంగా కొంత జాప్యం జరిగినా చివరకు న్యాయం జరిగిందన్నారు. పార్వతిని డీసీసీబీ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చిందన్నారు. జమీలు కుటుంబానికి ముఖ్యమంత్రి తగిన గుర్తింపు ఇచ్చారన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో యువతలో చైతన్యం రావాలి

ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : సర్దార్ భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర మైన అనకాపల్లిలో నాలుగు రోడ్ల జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద, ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపురాజు మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28 న లాహోర్ సమీపంలోని బంగా అనే గ్రామంలో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించారని, జాతీయ భావాలు, పోరాట సాంప్రదాయం కలిగిన కుటుంబం సర్దార్ భగత్ సింగ్ ది అని అన్నారు. బ్రిటిష్ వలసదారుల దోపిడీ పరిపాలనను పారదోలి భారతదేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన జాతీయ ఉద్యమంలో అనేకమంది బలిదానాలు చేశారని, అందులో విప్లవ విద్యార్థి యువజనులు తమ ప్రాణాలను తృణప్రాయం అర్పించారని, జైళ్లను, లాఠీలను, తూటాలను, ఉరికంబాలను చిరునవ్వు ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్ విప్లవ ధ్రువతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజాన దొరబాబు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాత్ర వల్లి వీరు యాదవ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒమ్మి సతీష్ సామాజిక హక్కుల వేదిక జిల్లా నాయకులు కొల్లి సత్య రావు, ఈశ్వరరావు తులసి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం ఎంతో అవసరం

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవిఎస్ఎన్

విశాలాంధ్ర - విశాఖ : సమాజంలో సామాన్య జీవితం గడుపుతూ రోజువారీ ఆదాయంలో కొంతమేర సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించాలన్న ఆలోచన కలగడం శుభపరిణామమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణ మూర్తి అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బీచ్ రోడ్ సంపత్ వినాయక సబ్మెరియన్ ఆటో యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బుధవారం అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంతో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రారంభించారు. సుమారు మూడు వందల మందికి ఆటో డ్రైవర్లు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రోజువారీ ఆటో నడుపుకుంటూ వచ్చిన ఆదాయంలో కుటుంబ పోషణతో పాటు అభాగ్యులకు కడుపునింపాలన్న ఆలోచన రావడం అభినందనీయమన్నారు. మంచి మనసుతో ఉగాది రోజున ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయ మన్నారు. ఆటో యూనియన్ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పట్నం జిల్లా ఆటో కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.రెహమాన్, యూనియన్ అధ్యక్షులు పొలవరపు అప్పారావు, ఉపాధ్యక్షులు రాసపు రాజు, కోశాధికారి కన్న లక్ష్మీనారాయణ, సన్యాసిరావు, పిల్లి శ్రీను, కాసుబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, కార్యవర్గ సభ్యులు క్షేత్రపాల్ పాల్గొన్నారు.

ఏప్రిల్ 2న వార్షిక తిరు కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర - సింహాచలం : సింహగిరిపై కొలువై ఉన్న సింహాద్రి అప్పన్నను రాష్ట్ర దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కె. రామచంద్ర మోహన్ దంపతులు దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం వేదపండితులు వేద ఆశీర్వచనం పలికారు. పిదప అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉత్తరాంధ్ర, దేశ, విదేశాలతో ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి ఏప్రిల్ 2వ తేదిన వార్షిక తిరు కళ్యాణ మహోత్సవం జరుగనుంది. ఇందుకు సంబంధించి త్వరలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం జరుగ నున్నట్లు అధికారులు తెలిపారు. ఏప్రిల్ రెండవ తేదిన జరుగబోయే వరాహలక్ష్మీనృసింహ స్వామివారి ఎదురు సన్నాహం, రథోత్సవం, వార్షిక తిరుకళ్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో భక్తులు రావచ్చును అనికార్యనిర్వాహణాధికారి అన్నారు. ఇందుకు సంబందిచిన పనులు త్వరితగతిన పూర్తి చేయమని సాంకేతిక విభాగం అధికారులను ఆదేశించారు. అన్నివైపుల నుండిస్వామివారి కళ్యాణంను ఎల్సిడి ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయటం జరుగుతుందిఅన్నారు. భక్తులకు కావలసిన మంచినీరు, ప్రసాదాలు, స్వామివారి ముత్యాలతలంబ్రాలు మొదలగు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికార, వైదిక పెద్దలు పేర్కొన్నారు.

పాత భవనం మృతులకు రూ.25 లక్షలు ప్రకటించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ : పాత భవనం కూలి ముగ్గురు మృత్యువాత పడటం దురదృష్టకరమని, మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఎక్సగ్రేషియా చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. పైడిరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాలుగవ జోన్ పరిధి రామజోగిపేటలో మూడు అంతస్తుల భవనం కూలిన స్థలాన్ని సీపీఐ ప్రతినిధి బృందం గురువారం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనం కూలిన సంఘటనలో ముగ్గురు మృత్యువాత పడ్డారని, మరో ఐదుగురు కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. సంఘటనా స్థలంలో చనిపోయిన వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ఇది ఎంతో బాధాకరమైన విషయమని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, ఎ.విమల, ఎస్‌కె.రెహమాన్, నాయకులు వై.రాంబాబు, ఎన్.అప్పన్న, యు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు గొండు సీతారాం పరామర్శ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగరంలోని రామజోగి పేటలో గురువారం తెల్లవారు ఝామున భవనం కూలి మృతి చెందిన ఎస్.అంజలి (15 ఏళ్లు) ఎస్.దుర్గా ప్రసాద్(17 ఏళ్లు) మృత దేహాలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం గురువారం కెజిహెచ్ మార్చురీకి వెళ్లి పరిశీలించి అంజలి ఘటించారు. ఇదే ప్రమాదంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న తల్లి దండ్రులను క్యాజువాల్టీ వార్డుకు వెళ్లి పరామర్శించారు. ఈ దురదృష్టకర సంఘటనపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తోందని అన్నారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో కేజీహెచ్ ఎఆర్ఎంఒ, కె.వి.అరుణ దేవి, ఆసుపత్రి ఒన్ స్టాప్ సెంటర్ ప్రతినిధులు జి.శరణ్య, మాలతి, డాక్టర్ జగ్గారావు,కె.ఎల్లయ్య, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

వైభవంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట

పరవాడ - విశాలాంధ్ర : పరవాడ మండలం ఈ బోనంగి పంచాయతీ బొద్దపువానిపాలెంలో నూతనంగా నిర్మితమైన దుర్గాదేవి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా సాగింది. రెండు రోజులుగా సాగుతున్న ఈ పూజా కార్యక్రమాలు అందుకూరి బాలాజీ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, కలశ స్థాపన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పలు రకాల వంటకాలతో మహిళలు భారీగా తీసుకొచ్చిన సారె ఆలయం వరకు ఊరేగింపు సాగింది. మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్న సమారాదనాను నిర్వహించారు. టిడిపి నుంచి జెడ్పిటిసి పైల జగన్నాధ రావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసులు, నాయకులు అట్టా సన్యాసప్పారావు, వియ్యపు చిన్న, వైసీపీ నుంచి జడ్పిటిసి పైల సన్యాసిరాజు, రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

పాత్రికేయులపై దాడులు సరికాదు

విశాలాంధ్ర - కే కోటపాడు : నిజాయితీగా వార్తలు రాసే జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పాల్తేటి పెంటారావు అన్నారు. గురువారం మండల కేంద్రం కే.కోటపాడు లో ఏపీయూడబ్ల్యూజే నిర్వహించిన "సేవ్ జర్నలిజం డే" నిరసన కార్యక్రమంలో పాల్గొని పాత్రికేయులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల కోసం పోరాటం చేస్తున్న పాత్రికేయుల న్యాయమైన డిమాండ్లను తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పాత్రికేయులను నిర్లక్ష్యం చేస్తే ప్రజా స్వామ్యాన్ని నిర్లక్ష్యం చేసినట్లే నని అన్నారు. హక్కుల కోసం పోరాటం చేస్తున్న జర్నలిస్టులకు అందరూ సహకరించాలని, ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడానికి దళితసేన ముందు ఉంటుందని అన్నారు. అంతకుముందు స్థానిక పాత్రికేయులు ప్రభుత్వం తక్షణమే న్యాయమైన డిమాండ్లు నెర వేర్చాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు నేమాల సతీష్, కుబిరెడ్డి రాధాకృష్ణ, పాత్రికేయులు గజ్జి బాల గంగాధర్, శరగడం పరమేశ్వరరావు, కుబిరెడ్డి సన్నిబాబు అనకాపల్లి జిల్లా దళిత సేన అధ్యక్షుడు ఈశ్వరరావు ఉన్నారు.

అకాల వర్షం.. రైతుకు అపార నష్టం



విశాలాంధ్ర - గాజువాక సిటీ : గాజువాక మండలం మింది గ్రామంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి అరటి పంట నేలకొరిగింది, చేతికందిన పంట నేల పాలయ్యిందని గత ముప్పై సంవత్సరాలుగా ఈ అరటి సాగునే నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని రైతు వరు ఫుల అచ్యుతరావు కన్నీటి పర్యంతమయ్యారు, అకాల వర్షానికి నేలకొరగడం పై ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రబుత్వం స్పందించి నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఎంఈఓ కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలను గురువారం మండల విద్యాశాఖ అధికారి ఎస్.రామచంద్రరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోవు 10వ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు విద్యార్థులను మంచి తర్ఫీదు ఇవ్వాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. అనంతరం పంతల చింత, అంత్రిగూడ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజనం పథకం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి సింహ బాలుడు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
EP 3/2021, O.S 75/2006
Between:
గాదెంశెట్టి రాజేశ్వరి వగైరా.. DHRS/వాదులు
And:
మేకల వెంకటరావు వగైరా... JDRS/ప్రతివాదులు
To:
JDRS
4) తిరుమరెడ్డి శ్రీనివాస ప్రసాద్ తండ్రి లేటు ప్రభాకరరావు, కేరాఫ్ : యం. వెంకటరావు, వయస్సు 50, ఫస్ట్ ఫ్లోర్, సాయిదీప్తి అపార్ట్మెంట్, ఆపోజిట్ పార్క్, అక్కయ్యపాలెం, మెయిన రోడ్, విశాఖపట్టణం.
5) తిరుమరెడ్డి గౌరీ ప్రసన్న తండ్రి లేట్ ప్రభాకరరావు, వయస్సు 48. రెస్ట్-దు-
మీ యిందలి DHRS అమలు షెడ్యూల్ దాఖలా ఆస్తిని స్వాధీనం పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు అమలులో కోర్టువారి ఆర్డరు ప్రకారం మీకు ఆర్డరు 21 రూల్ 35 ప్రకారం నోటీసులు జారీకాబడినను, మీరు బుద్ధిపూర్వకంగా తీసుకోని యుండలేదు. కావున పై నెంబరు అమలు తే.06-04-2023దీకి వాయిదా అయి వున్నది. కావున వాయిదా 06-04-2023 ఉదయం 10.30 ని.లు స్వయంగాగాని, వకీలు ద్వారాగాని హాజరై పై కోర్టులో మీ యొక్క అక్షేపణలు తెలియ చేసుకొనగలరు లేని యెడల లేని యెడల మీ పరోక్షమున తీర్మాణం చేయ బడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.
// కోర్టువారి ఆర్డరు ప్రకారము //
బొబ్బిలి,
తే.21-03-2023.
టి.వి. మోహన్ కుమార్,
న్యాయవాది, బొబ్బిలి,
సెల్: 7780600019.

ఎమ్మెల్సీ ఎన్నికలే జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : గురువారం రాత్రి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి పడిలేచిన కెరటం అన్నారు. దేవుడు చక్కగా స్క్రిప్ట్ ఇచ్చాడని, 23 సంఖ్య తమకు కలిసివచ్చేటట్లు చేశాడన్నారు. ముఖ్యమంత్రి జగన్ కు ఇదే రిటర్న్ గిఫ్ట్ అన్నారు. 23 తేదీ 23 ఓట్లతో గెలిచామన్నారు. 9 జిల్లాలో 108 నియోజకవర్గాల్లో టిడిపి ప్రభంజనం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనిపించిందన్నారు. హిందూపురం నుంచి ఇచ్చాపురం వరకూ ఒకటే గాలి వీచిందని, టిడిపి కి ఆకర్షణ పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్స్ అని వైసిపి వారే అన్నారని, సెమీస్ లో ఓడిపోతే ఇక ఫైనల్స్ లో స్థానం వుండదన్నారు. వైసిపికి ఇది తీవ్రమైన ప్రతికూల ఫలితాలు వస్తున్నాయన్నారు. జగన్ కి ఇచ్చిన ఒక్క ఛాన్స్ అయ్యిపోయిందని స్పష్టమైన తీర్పు కు ఇది సంకేతం అన్నారు. వైసిపికి పతనానికి ఆరంభం మొదలైంది అన్నారు. ఎక్కడా సౌండ్ లేకుండా వైసిపికి రౌండ్ పడిందని, ఎమ్మెల్సీ గా అనూరాధను గెలిపించారన్నారు. సీనియర్ మినిస్టర్లను ఉపయోగించి మాక్ పోలింగ్ నిర్వ హించినా ఫలితం లేక పోయిందన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో వరుసగా విజయాలే వస్తున్నాయన్నారు. విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ 108 నియోజకవర్గాల నుంచి గ్రాడ్యుయేట్ లు పెద్దెత్తున పాల్గొని టిడిపిని గెలిపించారని, ఆ పార్టీలో వున్న వారు కూడా నేడు టిడిపి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. 23 తేదీన 23 మంది ఎమ్మెల్యేలతో టిడిపి గెలవడం ఒక సందేశం అన్నారు. నియంతలా పాలించారు కాబట్టే జగన్ ను సాగనంపడానికి అందరూ చూస్తున్నారు. సమావేశం లో శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్ అహ్మద్ తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడారు ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ చిక్కాల విజయ బాబు కార్పొరేటర్ గొలగాని వీరారావు తెలుగు యువత అధ్యక్షులు వలిశెట్టి తాతాజీ మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాల నాయుడు ఈతల పాక సుజాత విల్లూరి చక్రవర్తి పొడుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు.

మహిళలకు చట్టాలు హక్కులపై అవగాహన ఉండాలి

ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి సత్య వెంకటహిమబిందు

విశాలాంధ్ర - పద్మనాభం : శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ , రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ , అశోక్ హీరావత్ సహకారంతో కురపల్లి గ్రామము ,పద్మనాభ మండలంలో రూపాకుల విశాలాక్షి స్వాతంత్ర్య సమరయోధురాలు , తామ్రపత్ర గ్రహీత 97వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళ - హక్కులు - చట్టాల న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీమతి సత్య వెంకట హిమబిందు ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి , అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి మహిళ రాజ్యాంగము కల్పించిన హక్కులను ,చట్టాలను తెలుసుకోవాలని అన్నారు . 498%ూా% , గృహహింస చట్టమును సరియైన మార్గములో అనుసరించాలని అన్నారు .బాల్యవివాహాల చట్టమును బాలికకు 18 సంవత్సరాల వయసు నిండిన తర్వాత వివాహం చెయ్యాలని చట్టము పేర్కొన్నదని అన్నారు . భార్యాభర్తలు కోర్టు ద్వారా విడాకులు పొందిన వారు పిల్లలకు తనకు భరణం(మనోవర్తి) తీసుకునుటకు చట్టం అవకాశం కల్పించిందని అన్నారు . ముఖ్యముగా గ్రామీణ ప్రాంతంలో నివసించే ప్రజలు బాల్యవివాహాలు ప్రోత్సహిస్తున్నారని , ఇవి చట్ట విరుద్ధమని అన్నారు .అబార్షన్స్ ,భ్రూణ హత్యలు నిషేధం అని అన్నారు . మహిళ అక్రమ రవాణా పై దిశ చట్టము ప్రయోగించాలని , బాలికల లైంగిక వేధింపులకు ఫోక్సో చట్టం ద్వారా గుణపాఠం చెప్పాలని అన్నారు .గ్రామీణ ప్రాంతాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ లు ప్రారంభించి , జిల్లా న్యాయ సేవ అథారిటీ ద్వారా పేరలీగల్ వాలంటీర్ , న్యాయవాది ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చునని అన్నారు .తొందర్లో కురపల్లి గ్రామానికి జిల్లా న్యాయ సేవ అథారిటీ ద్వారా సేవలు అందిస్తామని అన్నారు .సమస్యలను రాజీల ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు .విద్య , ఆస్తి , రాజకీయ రంగాలలో మహిళలకు రిజర్వేషన్ కలదని అన్నారు . ప్రతి మహిళ తమ పిల్లలను కచ్చితంగా చదివించి దేశ కీర్తి ప్రతిష్టలు పెంచాలని కోరారు . లింగ వివక్షత ఉండకూడదు అని అన్నారు.మహిళ వల్ల కుటుంబము విచ్ఛిన్నము కారాదు.చిన్నతనము నుంచే స్వరక్షణకు తగు శిక్షణ తీసుకోవాలని అన్నారు.డొమెస్టిక్ వైలెన్స్ ఆక్ట్ ను అత్యవసర పరిస్థితులలోనే వాడుకోవాలని అన్నారు.మహిళలను మహిళా కానిస్టేబుల్ మాత్రమే అరెస్టు చేయాలని ,సాయంత్రము ఆరు తర్వాత పోలీస్ స్టేషన్లో ఉంచరాదని అన్నారు, 24 గంటల్లోపు కోర్టుకు హాజరు పరచాలని అన్నారు. మన చట్టాలలో 15 వేలకు పైగా ఐపీసీ సెక్షన్స్ కలవని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఛాతి ఆసుపత్రి ప్రధాన వైద్య సంచాలకులు డాక్టర్ ఆర్ సునీల్ కుమార్ , భీమిలి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీ ఎన్ జనార్దన్ రావు , ఏయూ విశ్రాంత ప్రొఫెసర్ శ్రీ డి పుల్లారావు ప్రసంగించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ యస్ శ్రీలక్ష్మి , జి మైథిలి , సమాజ సేవకురాలు ఊహ మహంతి , అశోక్ హీరావత్ , ఎస్ మహేష్ , రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత శ్రీ రూపాకుల రవికుమార్ , గేదెల శ్రీహరి , పాలూరి కృష్ణారావు , రెడ్డిపల్లి శ్రీనివాసరావు ,మహంతి అప్పలరమణ , సారిక ప్రకాష్ ,నీలం శెట్టి చిన్నయ్య . ఈ కార్యక్రమంలో 250 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు , వీరికి ముఖ్య అతిథ నాణ్యమైన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ పౌరాణిక రంగస్థలం నటుడు శ్రీకృష్ణ, నక్షత్రకుడు పాత్రధారి శ్రీ ఉప్పాడ అప్పారావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

ఘనంగా ఉగాది సంబరాలు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : మండలంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. విఆర్ పురం రేఖ పల్లి మధ్య ప్రధాన రహదారి ప్రక్కన చెరువు కట్టపై వెలసి ఉన్న కట్ట ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద భక్తులుమొక్కులు చెల్లించుకునేందుకు బారులు తీరారు అలాగే గుణం కొండ ముత్యాలమ్మ తల్లి దగ్గరమొక్కులు చెల్లించుకునేందుకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. గొల్లగూడెం గ్రామానికి చెందిన భక్తులు దేవతామూర్తులను రేకపల్లి గ్రామ పురవీధులలో ఊరోగింపుగా తీసుకొని రాగా భక్తజనులు దేవతామూర్తులను దర్శించుకుని అమ్మ వారి కృపకు పాత్రులయ్యారు. ఉగాది పండుగ రోజున కొత్త అల్లుళ్లతో బంధుమిత్రులతో పిండివంటలతో ప్రజలు ఆనందంగా గడిపారు.

సంత వేలం పాట ఖరారు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవర పాలెం సంత వేలం పాట రూ.2.63 లక్షలకు ఖరారైనట్లు మాకవరపాలెం ఎంపిడిఓ అరుణశ్రీ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేలంపాటలో పది మంది సభ్యులు పాల్గనగా వారిలో తాళ్లపాలెంకు చెందిన కన్నాజీ అనే వ్యక్తి రూ.2.63లక్షలకు పాట సాధించుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిబంధనలకు లోబడి ఆశీల వసూళ్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

తన రాజీనామా ఆమోదం పొందలేదు

వైసీపీ మైండ్ గేమ్ లో భాగంగానే ప్రచారం

టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : తన రాజీనామా ఆమోదం పొందలేదని టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. రాజీనామాపై జరుగుతున్న ప్రచారం మాత్రమేనని చెప్పారు. తన రాజీనామా పై వైసీపీ మైండ్ గేమ్ లో భాగంగానే ఇలాంటి ప్రచారం సాగుతుందన్నారు. గురువారం ఎమ్మెల్యే కోటాలోని ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు ఓటు వేయడానికి శాసనసభకు వెళ్లిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తన రాజీనామా ఆమోదమంటూ రాత్రి నుంచి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రెండేళ్ల క్రితం రాజీనామా చేసి స్పీకర్ నూ వ్యక్తిగతంగా రెండుసార్లు కలిశానని తెలిపారు. అప్పటినుంచి ఆమోదించని రాజీనామా గంటలో ఓటింగ్ అనగా ఆమోదిస్తారా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల ఓటరు లిస్టులో తన పేరు ఉందని ఓటు వేయడానికి వెళుతున్నానని స్పష్టం చేశారు.

నాట్య భారతి అవార్డులు ప్రదానం

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం నాట్య భారతి నిర్వహణలో రంగస్థల జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు ఏ.ఆర్.జి.శర్మ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల నటీమణి సువర్ణకు ఘన సన్మానం చేసి, నట శిరోమణి బిరుదు ఇచ్చి సత్కరించారు. నాట్య భారతి తరుపున ప్రముఖ న్యాయవాది, యస్ వరలక్ష్మి, ఉషాగారు, వసంత ఘనంగా సన్మానించారు. ప్రతీ సంవత్సరం ఉగాది నాడు నాట్యభారతి వారు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ప్రముఖ కళాకారులను నాట్యభారతి ఆధ్వర్యంలో సత్కరిస్తుంటారు.. ఈ సందర్భంగా జరిపిన సాంస్కృతిక ప్రదర్శన లు చాలా చక్కగా ప్రజలను ఆకట్టుకున్నాయి. డాక్యుమెంట్ రైటర్ నారాయణ, ఆలమండ బంగారయ్య, సి.పి.ఐ. జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు పాల్గొన్నారు.

మహిళల కోసం ప్రత్యేక షో రూమ్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మహిళల కోసం ప్రత్యేకమైన క్షవే పేరుతో ఏర్పాటు చేసిన షోరూమును ప్రముఖ వ్యాపార వేత్త కంకటాల మల్లిక్ ప్రారంభించారు. పవన్ గుంటూరు, పద్మ బాలాజీ మొదటి కొనుగోలు చేసారు. ఎంవిపి కాలనీ డబల్ రోడ్ టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ దగ్గరలో ఈ క్షవే షోరూం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ మారుతున్న ఫ్యాషన్లకు అనుగుణంగా, మహిళల కోసం ప్రత్యేకమైన దుస్తులను ఫ్యాషన్ వస్త్రాలకు షోరూం నాంది పలుకుతుంది అన్నారు. ఫ్యూజన్ వేర్, డిజైనర్స్ దుస్తులు, ఈవినింగ్ పార్టీ వేర్ తదితర అందరి అభిరుచికి తగిన, ఆధునికతను ప్రతిబింబించే వస్త్రాలను అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలుపు పట్ల హర్షం

విశాలాంధ్ర - చీడికాడ : ఎమ్మెల్యే కోటాలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలువు పట్ల టిడిపి నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు ఈ ఎన్నిక సీఎం జగన్ కు వైకాపా పార్టీకి చెంప పెట్టుఅని అభివర్ణించారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తాజాగా అనురాధ గెలుపుతో వైకాపా ప్రభుత్వానికి తిరోగమనం మొదలైందన్నారు పూర్తిగా ప్రజల యొక్క విశ్వాసాన్ని వైకాపా ప్రభుత్వం కోల్పోయిందని విమర్శించారు.

ముగిసిన జి-20 జన్ భాగీదారీ వర్క్ షాప్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఇండియా ప్రెసిడెన్సీలో రెండవ జీ 20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశం 2023 మార్చి 28, 29 తేదీల్లో విశాఖపట్నంలో జరుగబోతున్నందున 2వ సమావేశం చుట్టూ జరిగే జన్ భాగీదరి కార్యక్రమాలలో భాగంగా, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ , సంయుక్తంగా నగరాలు ప్రైవేట్ ఫైనాన్స్ ను ఎలా ఉపయోగించుకోవచ్చనే దానిపై మార్చి 23వ తేదీన (గురువారం) ఆఖరి రోజు ప్రాంతీయ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగినదని, ఇటువంటి కార్యక్రమాలు జీ 20 సదస్సునకు ముందస్తుగా నిర్వహిండం చాలా అవసరమని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్ తెలిపారు. ఈ ఆఖరి రోజు జరిగిన వర్క్ షాప్ నందు నగరాలకు క్రెడిట్ అసెస్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్, రెండు రాష్ట్రాలు/నగరాల నుండి వారి క్యాపెక్స్ ప్రోగ్రామ్‌లు, చొరవలు మరియు వాణిజ్య ఫైనాన్సింగ్‌ను సమీకరించడంలో సవాళ్లపై ప్రదర్శనలు మరియు నగరాల కోసం ముందుకు వెళ్లే మార్గాలకు సంబంధించిన మూడు క్లిష్టమైన సెషన్‌లు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా క్రెడిట్ అసెస్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ సిటీస్ ప్యానెల్ చర్చలపై ఎస్.బి.ఐ. ప్రాజెక్ట్ ఫైనాన్సు అండ్ స్ట్రక్చరింగ్ స్ట్రాటిజిక్ బిజినెస్ యూనిట్, చీఫ్ జనరల్ మేనేజర్ అశోక్ శర్మ, క్రిజిల్ రేటింగ్స్ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ రేటింగ్స్ ఆఫీసర్ సుబోద్ రాయ్, ఎస్.బి.ఐ. కాప్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రామమూర్తి అయ్యర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరాలను తెలిపారు. అనంతరం సిటీస్ పర్స్పెక్టివ్ ఆన్ వేస్ట్, వాటర్ రీసైక్లింగ్ అండ్ రీయూస్ ప్రాజెక్ట్, క్యాపెక్స్ ప్రోగ్రామ్‌లు, చొరవలు మరియు వాణిజ్య ఫైనాన్సింగ్‌ను సమీకరించడంలో సవాళ్లపై ప్రదర్శనలు మరియు నగరాల కోసం ముందుకు వెళ్లే మార్గాలకు సంబంధించిన మూడు క్లిష్టమైన సెషన్‌ల పై ముందుగా జి.వి.ఎం.సి. చేపట్టిన విశాఖపట్నం సీవరేజ్ అండ్ రీసైక్లెడ్ వాటర్ ప్రాజెక్ట్ లో ఎ గ్రీన్ ఇనిషియేటివ్ అండ్ మైల్ స్టోన్ ప్రాజెక్ట్ పై వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జి.వి.ఎం.సి. కమీషనర్ పి.రాజా బాబు వివరించారు. జి.హెచ్.ఎం.సి. ప్రైవేటు ఫైనాన్సింగ్ ఇన్ డెవలప్మెంట్ ఆఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ పై చేపట్టిన అంశాలను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ విజయ కుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ అంశాలపై ఇంటర్నేషనల్ ఫైనాన్సు కార్పొరేషన్ సి.ఎం.ఎ, సి.ఒ.ఒ. కల్వకొండ విజయ శేఖర్ చర్చలు జరిపారు. అనంతరం నగరాలు నిధులను ఎలా పొందవచ్చు మరియు ప్రపంచ పూర్వా పరాలతో సహా సలహాలు, మద్దతులకు సంబంధించిన విషయాలపై, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి సల్మాన్ ఆరోఖ్యరాజ్, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ అప్ స్ట్రీమ్ మేనేజర్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ విక్టోరియా డెల్మన్, జాసన్ పెల్మార్ చర్చలు జరిపారు. ఈ ఆఖరి రోజు వర్క్ షాప్ నందు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, గోవా, ఛత్తీస్‌గఢ్ , ఒడిశా , రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు అంటే లక్షద్వీప్, పుదుచ్చేరి నుండి పురపాలక కమిషనర్లు, మేయర్లు , అర్బన్ స్టేట్ డిపార్ట్ మెంట్ల ప్రతినిధులతో సహా 70 మంది పాల్గొన్నారు.

బోట్ రైడింగు, కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన కలెక్టర్ మల్లిఖార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జి-20 సదస్సు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బోట్ రైడింగు, కైట్ ఫెస్టివల్ లను బీచ్ రోడ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున ప్రారంభించారు. విశాఖ వేదికగా ఈ నెల 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్న జి-20 సదస్సు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించే వివిధ కార్యక్రమాలలో భాగంగా రామకృష్ణ బీచ్ లో బోట్ రైడింగ్, కైట్ ఫెస్టివల్స్ లను గురువారం ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున తోపాటు జివిఎంసి కమిషనర్ పి. రాజబాబు, డిసిపి సుమిత్ సునీల్ గరుడ్, జివిఎంసి అధికారులు సన్యాసి నాయుడు, శ్రీనివాసరావు, ఎసిపి మూర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేవీ హెలికాప్టర్ జి-20 ఫ్లాగ్ తో బీచ్ లో పాల్గొని ప్రజలను ఉత్సాహపరచింది.

కల్లు గీత కార్మికులకు రూ.5 వేల కోట్లు కేటాయించాలి

విశాలాంధ్ర - కే కోటపాడు : రాష్ట్ర ప్రభుత్వం ఏపీ కల్లుగీత కార్మికులకు 2022 - 23 సంవత్సరం బడ్జెట్లో 5000 కోట్లు నిధులు కేటాయించాలని ఏపీ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎర్ర దేముడు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో కల్లుగీత కార్మికుల సంఘ సమావేశం జరిగింది. జిల్లాలో నీరా కల్లు పరిశ్రమ ఏర్పాటుచేసి కల్లు గీత కార్మిక కుటుంబాలును ఆ దుకోవాలని, కల్లు గీత కార్మికులు చెట్టు మీద నుండి పడిపోతే 10 లక్షలు రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని అన్నారు. ప్రతి గీత కార్మికులకు కల్లుగీత సొసైటీల ద్వారా బీసీ కార్పొరేషన్ నిధులు 50% సబ్సిడీతో రెండు లక్షల రూపాయలు రుణము మంజూరు చేయాలని, తాటికల్లులో మంచి పోషకాలు ఉన్నాయని దానివలన శరీరంలోని కిడ్నీలో రాళ్లు పోతాయని జాతీయ పోషకాలు సంస్థ సర్వేలో వెల్లడైందని అన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగిజావ పంపిణీ

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలు అందిస్తున్న జగనన్న గోరుముద్దులో భాగంగా మంగళవారం నుండి రాగిజావ పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు 87వ వార్డు పరిధిలో కణితి హైస్కూల్లో రాగి జావ పంపిణీ కార్యక్రమం జీవీఎంసీ 87వ వార్డు సీనియర్ నాయకులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వార్డు పరిధిలో ఉన్న ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి రాగిజావ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద విద్యార్థికి సంపూర్ణ విద్యను అందించడంతోపాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా అందించాలని లక్ష్యంతో జగనన్న గోరుముద్ద ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందించడమే కాకుండా మరో అడుగు ముందుకు వేసి రాగిజావాను కూడా అందిస్తున్నారని అన్నారు. ప్రతిరోజు ఉదయం విద్యార్థులకు రాగిజావ అందించడం జరుగుతుందని చెప్పేరు. రాగిజావ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకులు ప్రగడ వేణు బాబు, బొద్ద గోవింద, ముద్దపు దామోదర్, సిహెచ్‌వి.రమణ, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, ఆదారి శ్రీను,దాసరి అప్పుడు, సిహెచ్ గంగరాజు, హై స్కూల్ ఇన్చార్జ్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, పిటి మాస్టర్ మున్నాజి, గణేష్ మరియు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : మండల పరిధిలోగల బాబుశాల పంచాయతీ బలుగూడ గ్రామానికి చెందిన కొర్ర కిరణ్ అనే విద్యార్థి మరణించిన సంఘటనకు విద్యార్థి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి పాఠశాలలో హెల్త్ వాలంటీలను నియమించాలి- గిరిజన సంఘం డిమాండ్ చేశారు దాని వివరాలు ఇలా ఉన్నాయి. ముంచింగిపుట్టు మండలం కేంద్రంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలుర 2 లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి కొర్ర కిరణ్ అనారోగ్యంతో కడుపు నొప్పి రావడంతో ముంచంగిపుట్టు ఏరియా ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా అదే రోజు రాత్రి పాడేరు జిల్లా ఆసుపత్రిలో తీసుకుని వెళ్లడం జరిగింది కొది సమయం తర్వాత రాత్రి 1 గంటల సమయంలో విద్యార్థి కొర్ర కిరణ్ మరణించడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం బృందం బాబుసల పంచాయతీ బల్లుగుడా గ్రామంలో మరణించిన విద్యార్థి కుటుంబానికి పరామర్శించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే నరసయ్య ఎం ఎం శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం సంబంధిత సిబ్బంది సకాలంలో వైద్యం అందించక పోవడంతో మృతి చెందాడని, ప్రధానంగా హెల్త్ వలంట్రీలు విద్య సంస్థల లో నియమిచక పోవడం మరణాలు విపరీతంగా పెరుగుతున్న యని ఇప్పటికైనా విద్యార్థి కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబానికి ఒక ఉపాధి చూపించాలని బాధ్యులైన వారిపైన కట్నమైన చర్యలు తీసుకోవాలని కోరారు వెంటనే హెల్త్ వాలంటీర్లను నియమించి విద్యార్థి మరణాలను అరికట్టాలని కోరారు లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు వైస్ ఎంపీపీ1 పి.సత్యనారాయణ గిరిజన సంఘం నాయకులు ఎస్.గాసిరాందొర బుజ్జిబాబు, సిపిఎం మండల కార్యదర్శి పి.భీమరాజు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కే దొంబురు తదితరులు పాల్గొన్నారు.

కళలను కాపాడుకోవాలి : ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ

విశాలాంధ్ర - మాకవరపాలెం : తెలుగు కళలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవరం రాత్రి గౌతమిలలిత కళాశిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది పురస్కార వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. కళలను ప్రోత్సహించడం, కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. డిసిసిబి చైర్ పర్సన్ చింతకాయల అనిత మాట్లాడుతూ కళలను ప్రోత్సహిస్తూ ఏటా ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న లలిత కళాశిక్షణ కేంద్రం వారిని అభినందించారు. అనంతరం వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి ఉగాది పురస్కారాలు అందించి సత్కరించారు. ఈ వేడుకల్లో చిన్నారులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక సమితి క్రియేటివ్ హెడ్ జోగినాయుడు, ఎంపిపి రుత్తల సత్యనారాయణ, నర్సీపట్నం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, ఇమ్మానుయేల్ సంస్థ డైరెక్టర్ జీవన్‌రాయ్, వైస్ ఎంపిపి లక్ష్మీ, వైసిపి నేతలు భద్రాచలం, హరిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం అధ్యక్ష కార్యదర్శులు రంగరాజు, శేషగిరిరావు, సభ్యులు రఘురాజు, ఆదినారాయణ, రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏజెన్సీ అన్నవరంలో ఎడతెరిపి లేని వర్షం

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని ఏజెన్సీ అన్నవరంలో ఎడతెరిపి లేని కుంభ వృష్టి వర్షం కురిసింది. అల్పపీడన ప్రభావం కారణంగా కురుస్తున్న వర్షాలతో గురువారం ఒక్కసారిగా వాతావరణం లో చోటు చేసుకున్న మార్పులతో ఆకాశం మేఘావృతమై ఈదురు గాలులతో కూడిన కుంభవృష్టి వర్షం కురిసింది. దీంతో అన్నవరం పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం దాటికి రహదారులు జలమయ మయ్యాయి.

ఘనంగా ఉగాది పురస్కారాలు

విశాలాంధ్ర - తగరపువలస : మండలం వెల్లంకి గ్రామంలో శ్రీ సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో ఉగాది పురస్కారాలు 2023 బీజేపీ కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి, పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో, కళా రంగంలో, సేవా రంగంలో, అనేక అవార్డులు పొందిన వారికి ఉగాది సందర్భంగా, అతిథిలుగా విచ్చేసిన, ఇంటర్నేషనల్, హ్యూమన్ రైట్స్ జాతీయ కార్యదర్శి, కె.శివ ప్రసాదరావు,జంగ జోషి, రాష్ట్ర ఆర్.ఎంపీ.ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, బండారు అనిల్ కుమార్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ కార్యదర్శి, పి.కనకరావు, ఆర్ఎంపి అసోసియేషన్, ఉత్తరాంధ్ర జోన్ కోశాధికారి, చేతుల మీదుగా, ప్రతి ఒక్కరికి మెమెంటోతో పాటు మొక్కలు అందజేసి సన్మానం గ్రహితుల అందరికీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు రూపకుల రవి కుమార్, రాజీవ్ గాంధీ మానవ సేవ అవార్డు గ్రహీత, మమ్మల తిరుపతి రావు, ఇంటర్నేషనల్ యునైటెడ్ అబ్దుల్ కలాం అధ్యక్షులు, ఉప్పాడ అప్పారావు, ఉత్తరాంధ్ర కళాకారుల సంక్షేమం సంఘం ఉపాధ్యక్షులు, యేలూరు ధర్మవతి, జాతీయ స్థాయి నంది అవార్డు గ్రహీత, పాకల పాటి రవి రాజు, బిజెపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర ఇంచార్జ్, ఊహ మహంతి, ఇంటర్నేషనల్ వండర్ ఆఫ్ బుక్ ఆఫ్ అవార్డు గ్రహీత, కోరాడ ఆది నారాయణ, ఓం సుఖీభవ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మీసాల రాము నాయుడు,బిజెపి మండల అధ్యక్షులు, సామాజిక కార్యకర్త. అందరూ మాట్లాడుతూ శ్రీ శోభ కృత్ నామ తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా రాముల వారి పెండ్లి రాట మహోత్సవం

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : మండలంలోని పాల్తేరు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి గుడి వద్ద జరిగే శ్రీ రామనవమి వేడుకలు పురస్కరించుకొని రాముల వారి పెండ్లి రాట మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణ చేయగా మహిళలు పసుపు రాసి రాట వేశారు. అనంతరం పెండ్లి రాటకు గ్రామంలోని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు సన్నాహాలు ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా సీతారాముల పల్లకి సేవ, కళ్యాణం, అన్నదానం, కోలాటం, సాంస్కృతిక ప్రదర్శనలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవవరపు వెంకట్రావు, మాకినీడి చిట్టిబాబు, దేవవరపు రాంబాబు, దేవవరపు శ్రీనివాసరావు, దాసరి బాబ్జి, విశ్వనాధుని తలుపులమ్మ శివ, గోనెల చిట్టిబాబు, కొంకిపూడి మూలయ్య, దేవవరపు గోవిందు, బుద్దాల దావీద్, ఉప్పలపాటి వెంకటరమణ పాల్గొన్నారు.

రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలనతోనే అభివృద్ధి

విశాలాంధ్ర - హుకుంపేట : రాష్ట్రంలోని సైకో పాలన పోయి సైకిల్ పాలన ఆదికారంలోని వస్తేనే సంక్షేమం అభివృద్ధి జరుగు తుందని మాజీ ఎస్టి ఎస్సీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం అన్నారు. బుధవారం శ్రీసత్యసాయి జిల్లా కదిరి నియోజక వర్గంలోని నారాలోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీబావం కోరుతు మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ కుమారుడు మాజీ ఎస్టీఎస్సి కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం ఆధ్వర్యంలోని హుకుంపేట మండల కేంద్రం మోదకొండమ్మ తల్లి వద్దముం దుగా దర్శించుకోని ప్రారంభించారు. ఏజెన్సీలోని ఇంత వరకు ఎన్నికలకు నామినేషన్ రోజులు ఇంత మంది జనం ఉంటారు. కాని అబ్రహం అభిమనులు ప్రజలు వారి నాయకు లు కార్యకర్తలు, అభిమానులు 2వేల పైగా జనంతోభారీ సంఘీభావం పాదాయాత్ర ప్రారంభం చేయటంతో మండల కేంద్ర ప్రజలు దుఖణ సముదాయ వ్యాపారులు చూసి వింతలో పద్దారు. మహీళలు అడుగడుగునా స్వాగతం పలికి పూలదండలు వేసి తమకు దీవేనలు ఉండాలని ఆరతి ఇచ్చారు.గడుగుపలి గ్రామంలో ని ఆంజనేయ ఆలయం లోని కూడా పార్టీ నేతలతో ముచ్చటించారు. అరుకు ,పాడేరు ఆర్టీసీ బస్సులో ప్రయా ణించే జనంతో వైసిపి పాలనపై ప్రయాణికులు నుంచి అభిప్రయా లు అడిగి తెలుసు కోన్నారు. కోట్నా పల్లి గ్రామంలోని ప్రజలకు అభివం దనం చేసి పెద్దగరువు గ్రామంలోని బారీ జన%శీ%తో ఆదివాసి సంప్రదాయ ప్రకారం నృత్యలు, దింసా లను అబ్రహం మహీళతో పార్టీ నేతలతో కలిసి సందడి చేశారు. అనంతరం సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్ల మెంట్ కోశా ధికారి వి.నాగేశ్వరావు, దుంబ్రిగూడ మాజీ మండల అధ్యక్షులు కే సుబ్బారావు, యువత అధ్యక్షులు పికామే శ్వరా వు, మాజీ సర్పంచ్ వాసుదేవ్, మండల సీనియర్ నాయకులు నూ కరాజు, అప్పాల స్వామి, వెంకట్, సురేష్ ఈశ్వరావు శాంతికుమారి రాజారావు, త్రినాంద్ తదితరులు పాల్గొన్నారు.

తుపాను దెబ్బకి నిండా మునిగిన రైతన్న

విశాలాంధ్ర - కూనవరం: ఎడతెరిపి లేకుండా వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చేతికందిన పంటలన్నీ నీటిపాలయ్యాయి. ఆరుగాలం కష్టం పెట్టుబడి అంతా మట్టిలో కలిసిపోయింది. లంక పొగాకు పాకలు నేలకొరి గాయి మిర్చి కల్లాలు చెరువులను తలపిస్తున్నాయి. వందల ఎకరాల్లో కోతకు వచ్చిన మొక్కజొన్న తడిసి ముక్కి పోతున్నాయి. ఈ ఏడాది ఉగాది పండుగ రైతుల ఇళ్లల్లో కన్నీటి వడగండ్లు కురిపించింది. నూటికి నూరు శాతం పంట నష్టపోయిన రైతుల కుటుంబాలు గగ్గోలు పెడుతు న్నాయి. ఆదుకునే వారు లేక తడిసిన పంటను కొనే దిక్కు లేక ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కమిటీ తాసిల్దార్ అనసూర్యకు వినతిపత్రం ఇచ్చారు. వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మేకల నాగేశ్వరరావు పాయం సీతారామయ్య ఉన్నారు.

770వ రోజుకు ఉక్కు దీక్షలు

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం: విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 770వ రోజు దీక్షా శిబిరంలో సెంటర్ ప్లాంట్ ఉద్యోగులు పాల్గొన్నారు. నష్టాల బారిన నెట్టిన కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. సొంత గనులు లేకుండా అనేక ఏళు ్ళ లాభాలు ఆ ర్జించిన విశాఖ ఉక్కును కావాలనే నష్టాలు వైపునకు బిజెపి నెడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరసాల శ్రీనివాసరావు, పి శ్రీనివాస్, నరేంద్ర, వెంకటేశ్వరరావు, లక్ష్మీ ప్రసన్న, నాయుడు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర - మారేడుమిల్లి: అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి గిరిజన ప్రాంతంలో జరుగుతున్న ప్రతి పని నాణ్యత ప్రమాణాలతో జరగాలని గిరిజన సంక్షేమ శాఖ క్వా లిటి కంట్రోల్ డి.ఈ. ఐ .శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం ఆయన మారేడుమిల్లి వై.రామవరం మండలం చింత లపూడి పంచాయితీల్లో పర్యటించారు. తోలుతా భోదులూరు గ్రామంలో ముప్పై లక్షల వ్యయంతో సి.సి.డి.పి. నిధుల ద్వార నిర్మించిన భవనాన్ని పరిశీలించారు. గిరిజన సంక్షేమ శాఖ ఇ.ఈ. డేవిడ్ రాజు, జే. ఈ. భాను, క్వాలిటీ కంట్రోల్ ఎ.ఈ. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోలు బంకులో డీఎస్ఓ తనిఖీలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెట్రోలు బంకులు వినియోగదారులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని.. అలాచేయని బంకులపై చర్యలు తప్పవని డిఎస్ఓ సూర్యప్రకాశరావు హెచ్చరించారు. గురువారం విశాఖలోని ఎంవీపి కాలనీలో సుజిత ఏజెన్సీతోపాటు పలు బంకులపై ఏక కాలంలో ఆయన తన బృందంతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతీ పెట్రోల్ బంక్ యాజమాన్యం ఉచితంగా గాలి, మరుగుదొడ్లు, మంచినీరు సౌకర్యాలు కల్పించాలన్నారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర - హుకుంపేట: అనారోగ్య సమస్యతో బాధపడుతూ దుంబ్రిగూడ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు శోభ అర్జున్ (46) గురువారం మృతి చెందారు. హుకుంపేట మండలం గుత్తున పంచాయితి మండిపుట్టు గ్రామనికి చెంది శోభ అర్జున్ దుంబ్రిగుడ మండలంలోని దాతురు ఎం పిపి పాఠశాలలోని ఉపాధ్యాయునిగా పనిచేస్తు అనారోగ్య సమస్యతో బాధపడుతూ తమ స్వగ్రామమైన మండిపుట్టులో మరణించారని కుటుంబీకులు తెలిపారు. విషయం తెలుసుకోన్న ఉపాధ్యాయ సంఘులు స్థానిక ఎంఈవో యస్ రామచంద్రరావులు ఆ గ్రామానికి చేరుకొని సంతాపం తెలిపారు.

10 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామ పంచాయితీ బట్టావారి వీధి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో సారాయి బట్టి నిర్వహిస్తున్న వ్యక్తిని జడ్డంగి ఎస్ఐ అరెస్టు చేసి,అతను నిల్వ చేసిన 50 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 10 లీటర్ల సారను స్వాధీనం చేసుకొని కేసునమోదు చేశారు, అతనిని రిమాండ్ నిమిత్తం అడ్డతీగల కోర్టులో హాజరు పరిచారు.

హరిత అసోసియేషన్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - విశాఖ : వుడా హరిత గార్డెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షులుగా ఎం మాధవి రాణి, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ -1 గా వి. బుల్లిబాబు, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ -2గా ఇ ఎస్ రెడ్డి, ఉపాధ్యక్షులు -1గా బి శామ్యూల్ తనూజ, ఉపాధ్యక్షులు -2గా ఆర్ జ్యోతి స్వరూప్, ఉపాధ్యక్షులు -3గా ఎస్ తులసీదేవి, ఉపాధ్యక్షులు -4గా వి.రమాదేవి, కోశాధికారిగా జి.ప్రదీప్, జాయింట్ ట్రెజరర్‌గా కె వి వి సత్యనారాయణ, కార్యదర్శిగా డి మోహన రావు, సంయుక్త కార్యదర్శిగా ఎన్.పుష్పలత ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా నాగావలి బ్లాక్ -1 వై.శ్రావణి, నాగావలి బ్లాక్ - 2 కి కె. సోమశేఖర రావు, శారద బ్లాక్ 1కి టి విశ్వనాథ్, శారద బ్లాక్ - 2కి జి. వరలక్ష్మి, వంశధార బ్లాక్ -1 కి బిజి సుందర రావు, వంశధార బ్లాక్ -2కి సివి లక్ష్మీ ప్రమీల, వంశధార బ్లాక్ -3కి డాక్టర్ ఏ శ్యాంసుందర్, చంపావతి బ్లాక్-2కి ఐ.సుదర్శనరావు ఎన్నికయ్యారు.

యలమంచిలిలో భారీ వర్షం...

విశాలాంధ్ర-యలమంచిలి: యలమంచిలి పట్టణం ,గ్రామీణంలో గురువారం నాడు మధ్యాహ్నం నుంచి సుమారు మూడు గంటల పాటూ కురిసిన వర్షానికి యలమంచిలి పరిసర ప్రాంతాలు తడిసి ముద్దయ్యాయి. దీంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద,అలాగే పలు కాలనీలలో వరద నీటితో పాటుగా మురుకి కాలువల్లో నీరు రోడ్లపై ప్రవహించడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలో కొన్ని వార్డులలో లోతట్టు కాలనీల్లోని డ్రైనేజీలో సిల్టు తీయకపోవడం వలన వరద నీటితో పొంగి రోడ్లపైకి చేరింది. కొత్తపేట శివాలయం వీధి, మిలటరీ కాలనీలలో అదే విధంగా నాగేంద్ర కాలనీ, కోపరేటివ్ బ్యాంకు వీధి,ఎల్ ఐ సి కార్యాలయం ఎదురుగా పాత జాతీయ రహదారి, జలాల వీధి,ఓరుగంటి వారి వీధి,గర్ల్స్ హై స్కూల్ రోడ్డు,ఎంపిడిఓ ఆఫీసు రోడ్లపై నీరు నిలిచిపోవడంతో పాద చారులు, వాహనదారుల రాకపోకలకి ఇబ్బంది ఏర్పడింది. యలమంచిలి నుంచి అనకాపల్లి వెళ్లే స్థానిక రూరల్ పోలీసు స్టేషన్ వద్ద గల పాత జాతీయ రహదారిపై శేషు గెడ్డ(దొంగ గెడ్డ) వర్షం ఆగకా ఒక్కసారిగా ఉదృతంగా ప్రవహించడంతో ప్రవహించడంతో ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడింది. రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది దగ్గరుండి వాహన దారులను పలు జాగ్రత్తలతో గెడ్డ దాటించారు.



భావనా, ఋషీశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర-రాంబిల్లి: మండలంలో కొత్తపేట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనా,ఋషీశ్వర స్వామి వార్ల కళ్యాణాన్ని రెండు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిపారు. బుధవారం రాత్రి శూలాల సంబరం గురువారం ఉదయం 8 గంటల నుంచి అర్చకులు రమేష్ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి దాతల ఆర్థిక సహాయంతో భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

సీఆర్టీ మృతికి సంతాపం

విశాలాంధ్ర - పాడేరు : రాష్ట్రంలోని కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సి ఆర్ టి గా పని చేస్తున్న రవి నాయక్ గుండెపోటుతో అకాల మృతి చెందడాన్ని సి ఆర్ టి రాష్ట్ర అధ్యక్షులు టీ నూకరాజు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. గురువారం ఆయన ఓ ప్రకటనను విడుదల చేసారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మేయర్‌ను కలిసిన కటక్ మేయర్ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని కటక్ మేయర్ సుభాష్ చంద్ర సింగ్ దంపతులు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో గురువారం కలిశారు. ఈ సందర్భంగా నగర మేయర్ జీవీఎంసీ చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు ప్రాజెక్టులు తెలియజేశారు. అనంతరం నగర మేయర్ కటక్ మేయర్ ను సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

బి.సి గర్జనను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ఈ నెల 25న రాజమహేంద్రవరంలో జరిగే బిసి గర్జనను జయప్రదం చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్, ఇంచార్జ్ బోనుదుర్గా నరేష్‌యాదవ్ పిలుపునిచ్చారు.గురువారం పట్టణంలో ప్రైవేట్ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగే సభలో పార్లమెంటులో బి.సి బిల్లు ప్రవేశపెట్టాలని, 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జనగణనలో కుల గణన జరగాలని, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో బిసిల మహిళా బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్‌తో చర్చ జరుగుతుందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్, ఇంచార్జ్ నివాస్, కసిరెడ్డి మురలీకృష్ణ, రాంబిల్లి వైస్ ఎంపిపి కసిరెడ్డి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

సికిల్‌సెల్ వ్యాధిపై విద్యార్థులకు నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర - హుకుంపేట : విద్యార్థుల్లో రక్తలో హీమోగ్లోబిన్ శాతంతో పాటు సికిల్సెల్ వ్యాధి లక్షణాలపై పరీక్షలు నిర్వహిస్తున్నామని గాయత్రి వైద్య కళాశాల వైద్యాధికారులు తరుణ్, లింగన్నలు పేర్కొన్నారు. గురువారం మండలం లో బాకూరు గ్రామంలో మూడు పాఠశాల్లో 182 విద్యార్థులకు రక్త నామునాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్య ప్రాంతాల్లో చాలా మంది విద్యార్థిలకు రక్త హీనత అధికంగా ఉందని సికిల్సెల్ వ్యాధి కలిగించే లక్షణాలు ఉండే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాకూరు జి టి డబ్ల్యు ఏ ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎస్ రమాదేవి, గాయత్రి కళాశాల వైద్యధికారులు లక్ష్మీనారాయణ, సూర్య ప్రకాష్ ,షరీఫ్, తరుణ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - కొయ్యూరు: గర్భిణీలు బాలింతలు సంపూర్ణ పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతంగా ఉంటారని కొయ్యూరు సిడిపిఓ విజయకుమారి పేర్కొన్నారు మండలంలోని నల్లగొండ పంచాయతీ నల్లగొండ, వై ఎన్ పాకలు,కొప్పుకొండ గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల వద్ద సిడిపిఓ విజయకుమారి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ లకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ కొప్పు రాజులమ్మ, ఐసిడిఎస్ క్లస్టర్ సూపర్వైజర్ సునీత, అంగన్వాడి కార్యకర్తలు దేవి, కుమారి, మరియు ఆశా కార్యకర్తలు, ఆదిలక్ష్మి, కొప్పు సావిత్రి, గంగా, గర్భిణీ స్త్రీలు , బాలింతలు పాల్గొన్నారు.

యాదవ సంఘం ఎన్నిక

విశాలాంధ్ర - వి. ఆర్. పురం: యాదవ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన గురువారం మండల కేంద్రం గొల్లగూడెం గ్రామంలో నూతనంగా యాదవ సంఘం అధ్యక్షుడు మోడెం నరేష్ యాదవ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘానికి సంఘ అభివృద్ధికి నా శాయశక్తులా పాటుపడతానని ఆయన అన్నారు. కార్యక్రమంలో చింతం వెంకటేశ్వర్లు,మోడెం వీరాస్వామి,కట్టబోయిన సత్య నారాయణ, మోడెం పిచ్చయ్య,మోడెం వీర్రాజు,మోడెం వెంకటే శ్వర్లు, వినోద్ కుమార్, రాజేష్,అప్పన్న బాబు, భద్రరావు, మహేష్, రాజు, వెంకటేశ్, డేవిడ్ రాజు,ప్రశాంత్,చింతం రాజు,తదితరులు పాల్గొన్నారు.

ఏరులై పొంగి పొర్లుతున్న మురికి నీటి కాలువలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: అచ్యుతాపురం పారిశ్రామికంగా అంతర్జాతీయ స్థాయిలో దూసుకు పోతున్నప్పటికీ రహదారులు మాత్రం మురికి నీటితో పొంగిపొర్లుతున్నాయి. మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగురోడ్ల కూడలిలో మురికి నీరు ఏరులై పారుతుంది. అండర్ డ్రైన్ వేసి రోజులు గడవక ముందే యధావిధిగా కాలువ మురికి నీరు కూడలిలో నది ప్రవాహం జరుగుతుంది. కూడలిలో అండర్ డ్రైనేజ్ పనులు నాసిరకం జరగడం వలనే మురికి నీరు రహదారిపై ప్రవహిస్తుందని స్థానికులంటున్నారు. కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు నిండిపోయి మురికి నీరు పొంగి పొర్లడంతో బాటచారులపై, ద్విచక్ర వాహన చోదకులపై మురికి నీరు పడి దుస్తులు పూర్తిగా పాడైపోతున్నాయని వాపోతున్నారు. అధికారులు సమస్యను త్వరతగతిన పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

విఒఎ, సిసిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర - జికేవీధి: అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు విఒఎ రమాదేవి, సిసిపై దాడికి పాల్పడిన వంతల చిట్టమ్మపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జికెవీది మండలం విఒఎ, సిసిలు గురువారం తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గడూతూరి సత్యనారాయణ మాట్లాడుతూ లోను రికవరీకి వెళ్లిన విఒఎ, సిసిపై దాడి చేసిన వంతల చిట్టమ్మపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విఒఎల సంఘం మండల అధ్యక్షులు పాంగి చంటి, గిరిజన సంఘం మండల అధ్యక్షులు ముర్ల చంటిబాబు, గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జిబాబు పాల్గొన్నారు.

నాతవరం డిప్యూటీ తహశీల్దార్ నిర్వాకం

మైలు నెపంతో వీఆర్వోను కార్యాలయంలోకి రానివ్వని వైనం

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం డిప్యూటీ తహశీల్దార్‌గా చైనులు గురు వారం అత్యుత్సాహం ప్రదర్శించారు. మైలు నెపంతో వీఆర్వోను కార్యాల యంలోనికి రానివ్వలేదు. వివరాల్లోకి వెళితే అనకాపల్లి జిల్లా నాతవరం మండల తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోగా పని చేస్తున్న శాంతికుమారి చిన్నాన్న మృతి చెందాడు. అయితే గురువారం ఉదయం యధావిధిగా కార్యాలయానికి వచ్చిన వీఆర్వోను డిప్యూటీ తహశీల్దార్ చైనులు మైలు ఉందనే నెపంతో కార్యాలయంకు రావద్దని హుకుం జారీ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో వీఆర్వో చేసేది ఏమి లేక కార్యాలయం బయటే నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.

పదో తరగతి విద్యార్థులకు పట్టాసి ఫౌండేషన్ చేయూత

విశాలాంధ్ర - అరకులోయ: మండలంలోని అరకులోయలో గల రవ్వలగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక పట్టాసి ఫౌండేషన్ సభ్యులు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పరీక్ష రాయుటకు కావలసిన పెన్నులు, పరీక్ష అట్టలు, పెన్సిల్ ,ఎరేజర్ పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ బి. కేందు, పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు పట్టాసి నారాయణ, జగ్జీవన్ రావ్, నాగం నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు జర్ర సోమేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, సుబ్బారావు ప్రశాంత్, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి రాజా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా జన్మదిన వేడుకలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాండురంగ స్వామి దేవస్థానం నుంచి మంత్రి దాడిశెట్టి రాజాను బైక్ ర్యాలీ మీద ఆహ్వానిస్తూ, జిల్లా పరిషత్ అతిథి గృహం వద్ద వైసీపీ నాయకుల సమక్షంలో మంత్రి రాజా కేక్ కట్ చేశారు. గూటూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంత్రి రాజాను గజమాలతో సత్కరించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు, వైసీపీ నాయకులు మీసం రామకృష్ణ, ధనిశెట్టి బాబురావు, దగ్గుపల్లి సాయిబాబా, ఇసరపు తాతారావు, పల్లెల మణికంఠ స్వామి, గారా ప్రసాద్, జగతా శ్రీను, గోసల రమణ, ఎం ఎస్ ఎన్ మూర్తి, దాసరి శ్రీను, తుమ్మలపల్లి సతీష్, కేసనకుర్తి సత్తిబాబు, వేమగిరి లక్ష్మణరావు, పల్లా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సంబరాలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన అనురాధ గారి గెలుపుతో 75వ వార్డు టీడీపీ కార్యాలయంలో గెలుపు సంబరాలు నిర్వహించారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి వచ్చే గెలుపునకి ఇది తొలి మెట్టు అని 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నామాల పెంటయ్య, శ్రీముసిరి శ్రీనివాసరావు, దొమ్మేటి పెరుమాళ్, మొల్లి రమనబాబు టేకేటి అప్పారావు,టేకేటి పెంటయ్య బస అప్పల రెడ్డి అంది బోయిన రాము నాయుడు, మొల్లి అక్తర్, మొల్లి అప్పల నాయుడు, ఎల్లంకి రమణ, రమణ రెడ్డి రాజు, పెంటయ్య, అప్పారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: ఎమ్మెల్యే కోటాలో టీడీపీ అభ్యర్ధి పంచుమర్తి అనురాధ విజయం సాధించడంతో పెందుర్తిలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. జీవిఎంసి టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెందుర్తి నాలుగు రోడ్ల కూడలిలో సంబరాలు జరిపారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ మొన్న పట్టభద్రులు అందరూ జగన్ కు బుద్ధి చెప్పడంతో మూడు స్థానాలు తెలుగుదేశం పార్టీ గెలుచుకుందని అన్నారు. కార్యక్రమంలో 96వ వార్డు అధ్యక్షులు వేగి పరమేశ్వరరావు, పీలా జితేంద్ర,కోరుబిల్లి సుందర్రావు, శరగడం బుజ్జి, పెంటకోట రాజేంద్రప్రసాద్, కిల్లి రమేష్,నగేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండో హ్యూమన్ రైట్స్ సభ్యులు పర్యటన

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో ఇండో హ్యూమన్ రైట్స్నేషనల్ చైర్మన్ రాజాన ప్రసాద్‌రావు, ప్రెసిడెంట్ సుగుణ కుమార్, జనరల్ సెక్రటరీ హ్యాపీ జయ కుమార్, వైస్ ప్రెసెడెంట్ కరుణాకర్ రావు, విశాఖపట్నం సెక్రటరీ దుర్గారావు విజయనగరం జిల్లా ప్రెసెడెంట్ అప్పారావు, సభ్యులు ముకుందపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజున ప్రసాదరావు వివరాల్లోకి వెళితే కోట్ల వరలక్ష్మి, రాజాన విజయ వాళ్లకు ముకుందపురంలో భూమి ఉందని మాకు న్యాయం చెయ్యాలని ఈ నెల 17న పిర్యాదు చేశారు. మేము ఇక్కడ కు వచ్చి పరిశీలించగా వాళ్లకు పక్కా ఆధారాలు కూడా ఉన్నాయి సర్వేకి అధికారులకు పిలవగా స్థానిక సర్పంచ్ తన బలాన్ని ఉపయోగించి అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. అధికారులు దగ్గరికి మేము వెళ్లి అన్ని పరిశీలించిన తర్వాత కూడా సర్పంచ్ కే వత్తాసు పలుకుతున్నారు. అవతల బాధితులకు భూమికి సంబంధించి ఒక పత్రం కూడా లేదు. కడగల వరలక్ష్మి, కోట్ల కాసులమ్మ, దేవి, సంజయ్, భారతి ,నలుగురు మహిళలతో మాపై తిరగబడ్డారు ఈ విషయంపై ఉన్నత అధికారులు కూడా మేము సమాచారం ఇచ్చి ఉన్నాం మానవ హక్కులకు ఎక్కడ ఉల్లంఘూలు కలిగిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నంత వరకు మా సంస్థ పోరాడితేనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులతోపాటు విఆర్ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉగాదితో తెలుగు సాంస్కృతి సాంప్రదాయాలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రపంచానికి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబిస్తాయని ,తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను ఉగాది పండుగ ద్వారా తెలియజేసే మొదటి పండుగని రోటొట్రాక్ట్ క్లబ్ వైజాగ్ కపుల్స్ చైర్ పర్సన్ ఆర్ టిఎన్ ఆశా జాస్తి పేర్కొన్నారు. రోటొట్రాక్ట్ క్లబ్ వైజాగ్ కపుల్స్, సన్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం శ్రీ శోభకృత నామ సంవత్సర ఉగాది సంబరాలను సన్ క్యాంపస్ ఆవరణలో పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ టి ఆర్ జిబి వివిఎస్ ప్రవీణ్ , ఆర్ టి ఆర్ నిత్య జాస్తి, ఆర్ టి ఆర్ వి శంకర్ పవన్ పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన అమ్మవారి జాతర

విశాలాంధ్ర - దేవీపట్నం: అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం గొందూరు గ్రామంలో పవిత్ర గోదావరి నది ఒడ్డున వేంచేసిన చారిత్రాత్మక చరిత్ర ఉన్న శ్రీ గండి పోచమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆహ్వానిత ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభం కాగా, ఈ ఉత్సవాలు ఐదు రోజుల పాటు నిర్వహించనున్నారు. నిత్య అన్నదాన కార్యక్రమం తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి. భక్తులు రద్దీ దృష్ట్యా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఎస్సై కెవి నాగార్జున ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

చెట్టు కూలి ట్రాఫిక్ అంతరాయం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలం ఊర్లకులాకులపాడు గ్రామ శివారున బారి చెట్టు కూలడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఏలేశ్వరం నుండి రాజవొమ్మంగి మీదుగా నర్సీపట్నం వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఆర్ టి సి బస్సులు, కార్లు,లారీలు,ఇతర వాహనాలు రెండు గంటలు రోడ్డుమీదే నిలిచిపోయాయి.

రాహుల్ గాంధీ కుటుంబంపై మోదీ కక్ష సాధింపు

విశాలాంధ్ర- పాయకరావుపేట: రాహుల్ గాంధీ కుటుంబంపై బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని పీసీసీ డెలికేట్ జగతా శ్రీనివాస్ ఆరోపించారు. నరేంద్ర మోడీని, రాహుల్ గాంధీ అనని మాటలను అన్నట్లుగా చిత్రీకరించి, కోర్టులో కేసు వేయించి రెండు సంవత్సరాల జైలు శిక్ష వేయించడం కక్ష సాధింపు చర్య అన్నారు. కోర్టు తీర్పు పట్ల గౌరవం ఉందని, అయితే ప్రధానమంత్రి మోడీ రాహుల్ గాంధీ కుటుంబం పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని కోరారు.

జర్నలిస్టుల సమస్యలపై నిరసన



విశాలాంధ్ర - అనకాపల్లి: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమం లో భాగంగా అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జర్నలిస్టుల సమస్యలపై ఏవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి మృతికి అనకాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయమకులు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి, జర్నలిస్టుల భద్రత చట్టం అమలు చేయాలి, పత్రికా స్వేచ్ఛను కాపాడి పత్రిక రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియూడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మద్దాల రాంబాబు,జిల్లా సెక్రెటరీ పెంటకోట జోగినాయుడు,సీనియర్ జర్నలిస్టులు పెంటకోట సీతారాం, ఆడారి దేవకి,మళ్ల భాస్కరరావు,అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొయిలాడ చంద్రశేఖర్, సెక్రటరీ నటరాజ్,మద్దాల కృష్ణ, వీడివి కొండలరావు,కె.బానోజీ రావు, కాండ్రేగుల మోహన్ బాబు, భీమరశెట్టి నూకేష్,వీర బాబు,రామచంద్రరావు, రమనాజి, మొల్లే గంగాధర్, ఎం.శ్రీనువాసరావు, ఎస్..ప్రసాదబాబు, సిహెచ్.అవతారం, పావాడ సన్యాసిరావు, శివాజి, బోసు, నాయుడు, శ్రీనివాస్,మణికుమార్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపీయూడబ్ల్యూజే) నర్సీపట్నం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నర్సీపట్నంలో సేవ్ జర్నలిజం డే నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ స్టేడియంలో భరతజాతి దాస్య శృంఖలాలను, విముక్తి చేయడానికి ఉరికొయ్యలని ముద్దాడి అమరులైన, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పిం చారు. అనంతరం ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, జర్నలిస్టుల సమస్యలపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ యూడబ్ల్యూజే ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు స్వామి, ఏపీ ఈఎంజేఏ రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్ నానాజీ ,స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఎస్ చిన్నయ్య నాయుడు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి బాబ్జి , ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్, ఉపాధ్యక్షులు స్వామి నాయుడు, మద్దు రామకృష్ణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పారావు, నరసింహమూర్తి పాల్గొన్నారు.

చింతపల్లి : తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్య నారాయణ (సతీష్), ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి సబితి వనరాజులు అన్నారు. గురువారం జర్నలిస్టులు నల్ల రిబ్బన్లు ధరించి స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయం నుంచి హనుమాన్ జంక్షన్, రంగా సెంటర్ మీదుగా పాత బస్టాండ్ కూడలి, అక్కడ నుండి హనుమాన్ జంక్షన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టు ల ఐకృత వర్ధిల్లాలని , దాడులు అరికట్టాలని, పత్రిక స్వేచ్ఛను కాపాడాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ ఇన్సూరెన్స్ లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహాశీల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్ ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సాయం వెంకటరమణ, కోశాధికారులు గబ్బాడి నాగేశ్వరరావు, పేయ్యాల శ్రీనివాసరావు, పనసల చిట్టిబాబు, కార్యవర్గ సభ్యులు షేక్ ఖాసిం వల్లి, పాంగి సురేష్ కుమార్, మాధురి చంటిబాబు, వంకల కోటి బాబు, రామ్మోహన్, విజయ్, సోమరాజు, బంగారయ్య (రమేష్) శెట్టి, సత్తి బాబు, చిట్టిబాబు, శ్రీనివాసరావు, గాంధీ, బి చిట్టిబాబు పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు: 'సేవ్ జర్నలిజం డే' కార్యక్రమంలో భాగంగా ఏపీడబ్ల్యూయూజె ఆదేశాల మేరకు ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం స్థానిక అంబేద్కర్ పార్క్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట సేవ్ జర్నలిజం అంటూ ప్లకార్డులు పట్టుకుని నిరసన చేపట్టారు. నిరసన కార్యక్రమానికి సిపిఎం, టిడిపి, సిఐటియు, గిరిజన సంఘం నేతలు హాజరై మద్దతు తెలిపారు. అనంతరం టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి జి.రామ్మూర్తి, సిపిఎం నాయకులు ఎం.ఎం శ్రీనులు మాట్లాడుతూ సమాజంలో జర్నలిజం అనేది చాలా ముఖ్యమైందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కె.బలరాం, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ.తిరుపతి, వనభసింగ్ సర్పంచ్ వి.లక్ష్మణ్, గిరిజన సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు కె.నర్సయ్య, సిఐటీయు మండల అధ్యక్షుడు పి.బీమారాజు, మండల పాత్రికేయులు ఎస్.సురేష్, కాంతరు మోహన్, పి.విజయ వెంకట్, బి.ప్రసాద్ రావు, బి. శ్రీనివాస రావు, ఆర్.నాగభూషణం, ఎస్.శంకర్రావు, కె.ఈశ్వర్ రావు.జి.కోటిబాబు, కె.అనిల్ కుమార్, టిడిపి యువ నాయకులు జి. కృష్ణ ఎం.చిన్నిబాబు పాల్గొన్నారు.

అరకులోయ: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పనిచేస్తూ అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటు సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కరించాలని అరకులోయ ప్రెస్ క్లబ్ ప్రతి నిధులు డిమాండ్ చేశారు.

గురువారం సేవ్ జర్నలిజం డే సందర్భంగా అరకులోయ ప్రెస్ క్లబ్ సభ్యులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని విచారం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ వేణుగోపాల్ రావుకు సమస్యలతో తో కూడిన వినతి పత్రాన్ని అరకు లోయ ఏపీడబ్ల్యూజే ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అరకులోయ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్ బి వెంకటేశ్వరరావు, అధ్యక్షులు రావుపల్లి రవి, షేక్ అబ్దుల్ రెహమాన్, అనిల్ కుమార్, జగదీష్, అప్పారావు, కే హరి బాబు, ఎస్ .సోమేశ్వర రావు, రమేష్, ప్రణీత్ కుమార్, బలోడ్డ లక్ష్మణ్, భూపతి లెనిన్ రాజ్ , రామారావు,గంగు నాయుడు.తదితర సభ్యులు పాల్గొన్నారు.

కొయ్యూరు: పత్రికా స్వేచ్ఛను కాపాడాలని జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, పాత్రికేయులు అందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఏపీయూడబ్ల్యూజే చింతపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పద్మరాజు, సీనియర్ పాత్రికేయులు (కొప్పన జొన్నాడ పందిరి) సత్యనారాయణ లవకుశ తదితరులు డిమాండ్ చేశారు. ఏపీయూడబ్ల్యూజే చింతపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొయ్యూరు లో మండల పాత్రికేయులు సేవ్ జర్నలిజం డే సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాజేంద్రపాలెం నుండి సింగవరం తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లిన పాత్రికేయులు తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.